31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

బుధవారం మే 20 2026 | పేజీలు 8

## ధాన్యం సేకరణలో ప్రభుత్వ వైఫల్యం

- రైతులపై ప్రభుత్వం ఆర్.ఆర్ ట్యాక్స్ విధిస్తుంది
- బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 19 :** రైతులపై ప్రభుత్వం ఆర్ ఆర్ ట్యాక్స్ విధిస్తుందని, ధాన్యం సేకరణలో తీవ్ర వైఫల్యం చెందిందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆరోపించారు. సారంగాపూర్ మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది ఇప్పటివరకు 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరించారని, గత ఏడాది -2లో

## నైపుణ్యాభివృద్ధితో ఎన్నో అవకాశాలు



- విద్యార్థులు, యువత వివిధ శిక్షణ సంస్థల కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**చురకలు ప్రతినిధి సిరిసిల్ల, మే 19 :** నైపుణ్యాభివృద్ధితో ఎన్నో అవకాశాలు వస్తాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్ర వాల్ తెలిపారు.ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహించనున్న యువజన క్రీడా వారోత్సవాల సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో మంగళవారం నైపుణ్యాభివృద్ధిపై అవగాహన సదస్సు నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జయ జయహే తెలంగాణ పాటను వినిపించారు.ఈ సందర్భంగా వివిధ శిక్షణ సంస్థలు ఐటీఐ, అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్, ఆర్ సేటీ, జీఎంఆర్, ఐడీటీఆర్, టాస్క్, ఇతర సంస్థల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి.. ఏ ఏ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు? అర్హత ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు.ఇందులో భాగంగా -2లో

## విద్యార్థుల భవిష్యత్‌తో రాజకీయం చేయవద్దు

- చల్లల్లో కేంద్రీయ విద్యాలయ ఏర్పాటుకు చిత్తశుద్ధితో ఉన్నాం
- ఎంపి అర్వింద్ అహంకారంతో మాట్లాడుతున్నారు
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 19 :** విద్యార్థుల భవిష్యత్ తో రాజకీయం చేయవద్దని, చల్గల్లో కేంద్రీయ విద్యాలయ ఏర్పాటుకు చిత్తశుద్ధితో ఉన్నామని, ఎంపి అర్వింద్ అహంకారంతో మాట్లాడుతున్నారని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం మోతె రోడ్డులోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయం ఏర్పాటులో ఎమ్మెల్యేలతో పాటు స్థానిక ఎంపీకి బాధ్యత ఉంటుందని, ఇరిగేషన్ శాఖ మంత్రిని కేంద్రీయ విద్యాలయం స్థలం విషయంలో కలవాల్సిన బాధ్యత ఎంపీకి ఉందన్నారు. తాను అనేక సార్లు కలిసి 5 ఎకరాలు కేటాయించాలని వినతి పత్రాన్ని అందజేశానని గుర్తు చేశారు. కేంద్రీయ విద్యాలయం స్థలం సేకరణలో ఎమ్మెల్యే అసమర్థత అంటే....తాను జగిత్యాల నియోజవర్గానికి అవసరమైన జాతీయ రహదారులు, బ్లాక్ స్పాట్ రోడ్డులు, వంతెనలు, జగన్నాథ్ పూర్ బ్రిడ్జి నిధులు మంజూరు చేయాలని ఎంపీ అరవింద్, కేంద్ర మంత్రులకు వినతులు ఇస్తే ఇప్పటి సమాధానం లేదని, ఇది అసమర్థత కాదా అని ప్రశ్నించారు.చల్గల్లో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు చిత్తశుద్ధితో ఉన్నామని,వాలంతరి అనేది స్వయం ప్రతిపత్తి సంస్థ అని, సంస్థ అభివృద్ధి పై ఎప్పుడైనా ఆలోచన చేశారా అని ప్రశ్నించారు. స్థలం సాకుతో కేంద్రీయ విద్యాలయం తరలించే ఆలోచన చేయవద్దని హితవు పలికారు. టిఆర్ నగర్ టీచర్స్ కాలనీ వద్ద జాతీయ రహదారి కి 200 మీటర్ల దూరంలో 6 ఎకరాల స్థలం సిద్ధంగా ఉందని, జగిత్యాల నియోజకవర్గం పై కనీస అవగాహన లేదని, ఎంపి అర్వింద్ అహంకారంతో మాట్లాడుతున్నార న్నారు. విద్యార్థుల భవిష్యత్ తో రాజకీయం చేయవద్దని, జగిత్యాల నియోజకవర్గంలో అన్ని ఆలయాలకు నిధులు కేటాయించామని, కుల మత రాజకీయాలు తనకు అలవాటు లేదన్నారు. నేడు రాష్ట్రంలో అతి పెద్ద సమస్య వరి, మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియ అని, ఎఫిసిఐ ధాన్యం సేకరణలో జాప్యం వల్లనే రైతులకు కష్టాలు పడుతున్నారు. టీడీపీ-బీజేపీ అనుబంధంగా ఉన్న ఆంధ్ర ప్రదేశ్ లో కేంద్రం మొక్కజొన్న కొనుగోలు చేయడం లేదని, గడిచిన 6 నెలల్లో ఎఫిసిఐ ద్వారా ఎంత ధాన్యం సేకరణ చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం మద్దతు ధర పెంచి చేతులు దులుపుకుంటుందని, మామిడి మార్కెట్ కోసం వాలంతరీ భూమి 10 ఎకరాలు ఇస్తే ముస్లిం లకు ఇచ్చారని అంటారా అని, 90 శాతం మామిడి అమ్మే రైతులు హిందువులు కాదా, హిందూ వ్యాపారులు లేరా అని ప్రశ్నించారు. ఎంపీ అరవింద్ జగిత్యాల పై దృష్టి పెడతా అంటే మంచిదని జాతీయ రహదారి వంతెనలు, జగన్నాద్ పూర్ బ్రిడ్జి,బ్లాక్ స్పాట్ రోడ్డులు పూర్తి అయ్యే విధంగా నిధులు మంజూరు పై దృష్టి సారించాలన్నారు. నాయకుల ప్రవర్తన, చేసే అభివృద్ధి -2లో

### జగిత్యాల జిల్లాలో 50 శాతం

## ధాన్యం కొనుగోళ్లు పూర్తి

- రూ.353.71 కోట్లు రైతుల ఖాతాల్లో జమ
- రికార్డు స్థాయిలో వారంలో 80 వేల మెట్రిక్ టన్నుల కొనుగోలు
- వారంలో లక్ష మెట్రిక్ టన్నుల కొనుగోలు
- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 19 :** జగిత్యాల జిల్లాలో 441 కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం లో 50శాతం కొనుగోళ్లు పూర్తయ్యా యని, ఇప్పటి వరకు రైతులకు 353.71కోట్ల రూపాయల చెల్లింపులు జరిగాయని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పేర్కొన్నారు. వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్‌లత తో కలిసి జిల్లా కలెక్టర్ -2లో

## హోటళ్లు,లాడ్జీల యాజమాన్యాలు అలర్ట్‌గా ఉండాలి

- నకిలీ గుర్తింపు కార్డులతో తిరుగుతున్న అంతర్రాష్ట్ర దంతచోర (దోపిడీ) ముఠాలు
- కరీంనగర్‌లో విస్తృతంగా కొనసాగుతున్న 'నాకా బందీ', 'కార్డన్ అండ్ సెర్చ్' ఆపరేషన్లు
- కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం



**చురకలు క్రైమ్ ప్రతినిధి, కరీంనగర్, మే 19 :** కరీంనగర్ నగరంలో ఇటీవల పీఎంజే జ్యువెలరీ లో జరిగిన భారీ దోపిడీ ఉదంతాన్ని పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హోటళ్లు, లాడ్జీల యజమానులు, నిర్వాహకులతో కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలునందు పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ,, ఆయుధాలతో కూడిన ఓ అంతర్రాష్ట్ర దొంగల ముఠా నకిలీ ఆధార్ కార్డులు, తప్పుడు ఫోన్ నంబర్లు, తప్పుడు చిరునామాలు ఇచ్చి నగరంలోని పలు హోటళ్లలో దాదాపు రెండు నెలల పాటు బస చేసి, నిఘా (రెక్కి) నిర్వహించినట్లు పోలీసుల విచారణలో తేలిందన్నారు.ఈ నేపథ్యం లో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రతే ధ్యేయంగా పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా కఠిన మైన మార్గదర్శకాలను జారీ చేస్తున్నామని తెలిపారు.

**హోటళ్లు, లాడ్జీలకు ముఖ్య సూచనలు**

**ఖచ్చితమైన గుర్తింపు నిరూపణ** -2లో

## ధాన్యం సేకరణలో ప్రభుత్వ వైఫల్యం

**మొదటి పేజీ తరువాయి...**ఈ సమయానికి 3.45 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించారని తెలిపారు. 1.45 లక్షల మెట్రిక్ టన్నులు తక్కువగా సేకరించడం పాలనా వైఫల్యమేనన్నారు. కల్లాల్లో 17శాతం తేమతో తూకం వేసి,అన్ను 8-9శాతం చూపుతున్నారని ఆరోపించారు. దీనివల్ల క్వింటాల్కు 5 కేజీలు,అన్లోడ్ ఆలస్యంతో మరో 5 కేజీలు కలిపి మొత్తం 10 కేజీల నష్టం వస్తోందన్నారు. క్వింటాల్కు రూ.250 చొప్పున ఎకరాకు రూ.6,000 రైతు నష్టపోతున్నాడని లెక్కలతో వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరాకు రూ.15,000హామీ ఇచ్చి, కేవలంరూ.6,000 అదీ 2 ఎకరాలకే ఇస్తోందని విమర్శించారు.ప్రభుత్వ వైఫల్యంతో రైతుకు అదనంగా ఎకరాకు రూ.6,000 నష్టం వస్తోందని, ఇచ్చే సాయం కంటే నష్టమే ఎక్కువని ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తే ప్రభుత్వం 42,000 మెట్రిక్ టన్నులకు మాత్రమే అనుమతి ఇచ్చిందని, దీనివల్ల క్వింటాల్కు రూ.500, ఎకరాకు రూ.10 వేలు నష్టం వస్తోందని తెలిపారు. మే 31లోపు ధాన్యం సేకరణ పూర్తి చేయాలని, జిల్లా ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లాలో క్యాంప్ చేసి పర్యవేక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఓపెన్ నెట్టింగ్కు అనుమతి ఇవ్వాలని, జగిత్యాల మార్కెట్లో ఖాళీగా ఉన్న 3 గోదాములను వినియోగించుకోవాలని కలెక్టర్ ను కోరామన్నారు.

## విద్యార్థుల భవిష్యత్‌తో రాజకీయం చేయవద్దు

**మొదటి పేజీ తరువాయి...**ప్రజలే చూస్తారని, అంతిమంగా తీర్పు చెప్పేది ప్రజలేనన్నారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు గాజెంగి నందయ్య, మున్సిపల్ చైర్పర్సన్ సమయంలో వాణి శ్రీనివాస్, టిపిసిసి సెక్రటరీ బండ శంకర్, మాజీ మున్సిపల్ చైర్మన్లు నాగభూషణం, గోలి శ్రీనివాస్, మాజీ ఏఎంసీ చైర్మన్ కొలు గోరి దామోదర్ రావు,నక్కల రవీందర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్, సీనియర్ నాయకులు గట్టు సతీష్,ముజీబ్,ఆడువల లక్ష్మణ్, బాల ముకుందం, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీరం రాజేష్,కౌన్సిలర్లు పంబాల సుజాత రాము,ఏనుగుల లావణ్య రాజు,మమత రామకృష్ణారెడ్డి, గంగజల రాజ్ కుమార్. బడుగు పద్మ,కోరే జయ గంగమల్లు,స్వప్న గిరిధర్,నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరికి సరస్వతి అంత్యపుష్కరాల ఆహ్వానం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 19 :** ఈనెల 21 నుండి జూన్ 01 వరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వర పవిత్ర త్రివేణి సంగమంలో జరిగే శ్రీ సరస్వతి అంత్య పుష్కరాల కు హాజరు కావాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు రాష్ట్ర దేవాదాయ శాఖ ధర్మాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు హైదరాబాదులో ఆహ్వాన పత్రికను అందజేశారు. త్రివేణి సంగమంలో పుష్కర స్నానాలు ఆచరించిన భక్తులు శ్రీకాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకొని మొక్కులు తీర్చుకొనున్నారు.

## నైపుణ్యాభివృద్ధితో ఎన్నో అవకాశాలు

**మొదటి పేజీ తరువాయి...**జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహించనున్న యువజన క్రీడా వారోత్సవాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.దేశ, రాష్ట్ర అభివృద్ధిలో నేటి యువత, విద్యార్థులు చాలా కీలకమని స్పష్టం చేశారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇటీవల విద్యా శాఖ వారోత్సవాల కింద సమ్మర్ క్యాంపులు నిర్వహించామని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఎన్నో అంశాల్లో ప్రతిభ చూపారని గుర్తు చేశారు. విద్యతోపాటు ఆటలు ఆడాలని, దీంతో శారీరక, మానసిక సమతుల్యత ఉంటుందని, క్రమ శిక్షణ అలవడుతుందని వివరించారు. ఉన్నత చదువుతోపాటు టెక్నికల్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ నేర్చుకోవాలని సూచించారు. ఇప్పటి పరిశ్రమలకు ఎలాంటి స్కిల్స్ అవసరమో తెలుసుకొని ఆ దిశలో ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు.ఐటీఐ, అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్, ఆర్ సేటీ, జీఎంఆర్, ఐడీటీఆర్, టాస్క్ తదితర సంస్థల్లో అందిస్తున్న ఉచిత శిక్షణ కోర్సులను సద్విని యోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. పూర్తి వివరాలకు ఆయా సంస్థల్లో సంప్రదించాలని సూచించారు. అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ లో శిక్షణ పొందిన వారికి పలు సంస్థలు ఉపాధి కల్పిస్తాయని తెలిపారు.పరిశ్రమల శాఖ, ఇతర ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో అందిస్తున్న స్వయం ఉపాధి స్కీములు, సబ్సిడీ సద్వినియోగం చేసుకొని..స్వయం యువత ఉపాధి పొందాలని ఆకాంక్షించారు. నర్సింగ్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. యువత ఉపాధిని పొంది తమ తల్లితండ్రుల సంరక్షణ బాధ్యతను చూసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి, జీఎం ఇండస్ట్రీస్ హనుమంతు, డీవైఎస్ఓ రాందాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, ఎల్డీఎం మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లాలో 50శాతం ధాన్యం కొనుగోళ్లు పూర్తి

**మొదటి పేజీ తరువాయి...**బి. సత్యప్రసాద్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో 441 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సీజన్లో 5 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కేంద్రాలకు వస్తుందని అంచనా వేశామని అన్నారు. ఇప్పటికీ 3. 50 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోళ్ల కోసం వచ్చిందని తెలిపారు. వచ్చిన ధాన్యం నుండి 2.30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేశామని, రైతులకు ఇందుకు సంబంధించి 353.71 కోట్ల రూపాయల చెల్లింపులు జరిగాయని పేర్కొన్నారు.అధికారులు సమన్వయంతో లక్ష్యాన్ని నిర్దేశించుకుని వారం రోజుల్లోనే రికార్డు స్థాయిలో దాదాపు లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారని తెలిపారు. రానున్న వారంలో లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రణాళికతో ఉన్నామన్నారు. జిల్లాలోని 196 మిల్లుల కు ధాన్యం మిల్లులకు తరలించడానికి 736 లారీలు, 199 డిసిఎం వ్యాన్ లు, 173 ట్రాక్టర్ లు ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలోనూ అప్రమత్తంగా ఉంటూ కొనుగోళ్లు సజావుగా సాగేలా చర్యలు తీసుకుంటు ఉన్నట్లు తెలిపారు. మన జిల్లాకు 1.60 లక్షల మెట్రిక్ టన్నుల టార్గెట్ ఉండగా ఇప్పటి వరకు 1.25 లక్షల కొనుగోళ్లు పూర్తి చేశామని తెలిపారు. రానున్న రెండు వారాలు మరింత కీలకంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి హమాలీల సమస్య ప్రధానంగా కనిపిస్తోందని, లోకల్ హమాలీలను ప్రోత్సహిస్తూ ఈ సమస్యను అధిగమిస్తున్నట్లు తెలిపారు. ధాన్యం రవాణాకు సంబంధించి పూర్తిస్థాయిలో అధికారాలు ఇచ్చామని, లారీ అసోసియేషన్ ప్రతినిధులు సహకరించి కొనుగోలు సజావుగా సాగేలా చూడాలని ఆదేశించామని తెలిపారు. ట్రాన్స్పోర్ట్ కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని, జిల్లా పంచాయతీ అధికారి హమాలీల సమస్య పరిష్కారమయ్యేలా తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ధాన్యం లోడు పూర్తయిన ప్రతి వాహనం 24 గంటల్లోగా మిల్లులో అన్లోడ్ అయ్యేలా ప్రతి 6 గంటలకు ఒకసారి రిపోర్ట్ లు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఎక్కువ పరిమాణంలో ధాన్యం కొనుగోలు చేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గోదాములను స్టోరేజీ కోసం వినియోగించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు.ఈ నెల ఆఖరులోగా 80 శాతం కొనుగోళ్లు పూర్తి చేస్తామని అన్నారు. ధాన్యం కొనుగోళ్లు 100 శాతం పూర్తయ్యే విధంగా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నామని ధాన్యం కొనుగోళ్లు విజవంతంగా పూర్తి కావడానికి రైతులందరు సహకరిం చాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ బి. ఎస్ లత, డిసిఎస్ వో జితేందర్ రెడ్డి, డిఎం జితేంద్ర ప్రసాద్, డిపిఆర్వో నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# హోటళ్లు,లాడ్జీల యాజమాన్యాలు అలర్ట్‌గా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి...**హోటల్ లేదా లాడ్జీలలో రూములు కేటాయించే ముందు ప్రభుత్వ గుర్తింపు కార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలి. కేవలం ఆధార్ కార్డులను గుడ్డిగా నమ్మకుండా.. అందులోని ఫోటో, వయస్సు, చిరునామా అసలైనవా కాదా అని సరిచూసుకోవాలి. అవసరమైతే అదనపు గుర్తింపు కార్డులను అడగాలన్నారు.

**యాక్టివ్ మొబైల్ నంబర్ వెరిఫికేషన్**

కస్టమర్లు ఇచ్చే మొబైల్ నంబర్ పనిచేస్తుందో లేదో క్రాస్-చెక్ చేసుకోవాలి. అది సదరు వ్యక్తి పేరు మీద ఉందో లేదో నిర్ధారించుకోవాలి. విదేశీయులు వస్తే నిబంధనల ప్రకారం తక్షణమే సమాచారం అందించాలి.

**సీసీటీవీ నిఘా, రికార్డుల నిర్వహణ**

ప్రతి హోటల్‌లో హై-రెజల్యూషన్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి. కనీసం 90 రోజుల ఫుటేజీని భద్రపరచాలి. గెస్ట్ రిజిస్టర్, ఐడీ ప్రూఫ్స్, వాహనాల వివరాలు, చెక్-ఇన్/చెక్-అవుట్ సమయాలను డిజిటల్ రూపంలో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలి.

**అనుమానాస్పద కదలికలపై నిఘా**

లగేజీ లేకుండా రూమ్ తీసుకునేవారు, ఆయుధాలు లేదా అనుమానాస్పద బ్యాగులతో వచ్చేవారు, సీసీ కెమెరాల ముందుకు రాకుండా తప్పించుకునే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలి. భారీ నగదు లావాదేవీలు చేసే వారి వివరాలను వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు చేరవేయాలి.

**చట్టపరమైన చర్యలు**

నిబంధనలు ఉల్లంఘించి, నిందితులకు ఆశ్రయం కల్పించినా లేదా పోలీసుల తనిఖీలకు సహకరించక పోయినా సదరు హోటల్ యాజమాన్యాలపై క్రిమినల్ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

**నగరంలో ముమ్మరంగా తనిఖీలు - నిఘా ఆపరేషన్లు**

అంతర్రాష్ట్ర నేరగాళ్ల కదలికలను అణచివేయడానికి కరీంనగర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత నిఘాతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

**సరిహద్దులు, వ్యూహాత్మక ప్రాంతాల్లో నాకా బందీ**

నగరంలోని ప్రధాన కూడళ్లు, అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద పగలు, రాత్రి తేడా లేకుండా 'నాకా బందీ' (వాహనాల తనిఖీ) నిర్వహిస్తున్నారు. నకిలీ నంబర్ ప్లేట్లు, అద్దె వాహనాలు, తప్పుడు పత్రాలతో తిరిగే వారిని నిశితంగా పరిశీలిస్తున్నారు. కార్డన్ అండ్ సెర్చ్ సమస్యాత్మక ప్రాంతాలు, శివారు కాలనీలలో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నారు. కొత్తగా అద్దెకు దిగిన వారు, అనుమానాస్పద వ్యక్తులు మరియు పాత నేరస్థుల ఇళ్లలో తనిఖీలు చేస్తున్నామన్నారు.

**బహిరంగ ప్రదేశాల్లో తనిఖీలు**

రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, మార్కెట్ ప్రాంతాలు, జ్యువెలరీ షాపులు, ఫైనాన్స్ సంస్థల వద్ద బ్లూ కోల్ట్స్, టాస్క్‌ఫోర్స్ , ప్రత్యేక పోలీస్ బలగాలతో నిరంతర పెట్రోలింగ్ పెంచడం జరిగిందన్నారు.

**ప్రజలకు విజ్ఞప్తి:**

మీ ప్రాంతంలో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతున్నా, హఠాత్తుగా ఇళ్లు అద్దెకు తీసుకుని వింతగా ప్రవర్తిస్తున్నా, అనాథగా వాహనాలు వదిలేసి వెళ్లినా వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాల్సిందిగా కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు రాంచందర్ రావు, సృజన్ రెడ్డి, తిరుమల్, స్థానిక హోటల్స్ , లాడ్జి ల యజమానులు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

### -కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మే 19 :** కాంగ్రెస్ అంటే రైతు ప్రభుత్వమని, రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం జమ్మికుంట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ లో మక్కల కొనుగోలు కేంద్రాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలసి సందర్శించారు. రైతులతో కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, 5 మండలాలు కలిపి జమ్మికుంటలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నామని తెలిపారు. ఇప్పటివరకు మార్క్ఫెడ్ ద్వారా సుమారు 72,500 బస్తాలు, 36,250 క్వింటాళ్ల మక్కలు కొనుగోలు చేశామని, సోమవారం ఒక్కరోజే 10 వేల బస్తాల మక్కలు కొనుగోలు చేశామని తెలిపారు. రానున్న రెండు, మూడు రోజుల్లో ఇక్కడున్న ముక్కలు పూర్తిగా కొనుగోలు చేసి,గోడౌన్స్ కి తరలించిన తరువాత మరల మార్కెట్ లో కొనుగోలు సజావుగా అయ్యేట్టు చూస్తామని తెలిపారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దని మీ వెంట ప్రభుత్వం అధికారులు ఉన్నామని తెలిపారు. అనంతరం మార్కెఫెడ్, జమ్మికుంట వ్యవసాయ పాలకవర్గంతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మక్కలు త్వరగా కొనుగోలు అయ్యేలా సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పెన్షన్ ఆశ చూపి వృద్ధురాలి ఇంటి స్థలం కబ్జా

**-సర్పంచ్ భర్త, తహసీల్దార్లపై ఆరోపణలు**
**-జిల్లా కలెక్టర్‌కు గంగవ్వ ఫిర్యాదు**
**-క్రిమినల్ చర్యలకు పోలీసులకు ఆదేశాలివ్వాలని వేడుకోలు.**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 19 :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామానికి చెందిన 80 ఏళ్ల వృద్ధురాలు ముస్సె గంగవ్వ ఇంటి స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని జిల్లా కలెక్టర్‌కు మంగళవారం ఫిర్యాదు చేశారు. పెన్షన్ ఇప్పిస్తామని నమ్మించి, తన పెద్ద కుమారుడు రాజేశంతో కుమ్మక్కై అధికార పార్టీ సర్పంచ్ భర్త గట్టు గంగారం 0-6 గుంటల ఇంటి స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని గంగవ్వ ఆవేదన వ్యక్తం చేశారు.

**చట్టవిరుద్ధంగా తహసీల్దార్ ఆఫీసులో రిజిస్ట్రేషన్...**

ఇంటి స్థలం కావడంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ జరగాలి. కానీ బుగ్గారం తహసీల్దార్ కార్యాలయంలో చట్ట విరుద్ధంగా రిజిస్ట్రేషన్ నిర్వహించారని బాధితురాలు ఆరోపించారు. అనంతరం గట్టు గంగారం ఆ స్థలాన్ని గడ్డం మహేష్‌కు, అతను గణవేణి వెన్నెల (చిన్నాపూర్ )కు విక్రయించినట్లు తెలిపారు.

**ఆధారాలున్నా అన్యాయం...**

జగిత్యాల సబ్ రిజిస్ట్రార్ ఈసీలో తన కుమారులు రాజలింగం, లింగం పేర్లు ఉన్నాయని, ఇదే స్థలంలో ఉన్న ఇంటి నం: 1-46 ఇంట్లో తాను నివసిస్తూ పంచాయతీకి ప్రతి ఏటా పన్ను చెల్లిస్తున్నానని గంగవ్వ తెలిపారు. అన్ని ఆధారాలు ఉన్నా అధికారులు తహసీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ జరిపించడం అనుమానాలకు తావిస్తోందని వాపోయారు.

**ప్రహరీ గోడకు అడ్డు...**

ఒంటరిగా నివసిస్తున్న తనను రక్షణ కోసం ప్రహరీ గోడ కట్టుకోనీయకుండా గణవేణి వెన్నెల, ఆమె కుటుంబ సభ్యులు అడ్డుకుంటున్నారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో ప్రహరీ గోడతో పాటు ఇంటి నిర్మాణానికి అనుమతి కోసం జిపిలో దరఖాస్తు చేసుకున్నానని గంగవ్వ తెలిపారు. అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేసి, ప్రహరీ గోడ నిర్మాణానికి అనుమతి ఇప్పించాలని కలెక్టర్‌ను కోరారు. అలాగే అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న గట్టు గంగారాం, గడ్డం మహేష్, గణవేణి వెన్నెల పై చట్ట రీత్యా చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని గంగవ్వ వినతిపత్రంలో కోరారు.

# జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో గుడ్ల సిద్దిక్‌కు పతకం




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (19) :** జగిత్యాల జిల్లా ఇబ్రహిం పట్నం మండలం లోని వేములకుర్తి గ్రామనికి చెందిన గుడ్ల సిద్దిక్ జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో  పతకం సాదించారు. 16 వ జాతీయ తైక్వాండో చాంపియన్షిప్ ఇండియా, జోగులాంబ గద్వాల జిల్లా తెలంగాణ లో జరిగిన సబ్ జూనియర్ కేటగిరీ విభాగం లో అండర్ 29 కిలోల లో గోల్డ్ మెడల్ సాధించి పలువురి కీ అదర్శం గా నిలిచాడు. ఈ సందర్భంగా పతకాలను తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాయింట్ సెక్రటరీ కురువ శ్రీహరి మాస్టర్ అందజేశారు. కార్యక్రమంలో మాస్టర్ తైక్వాండో క్లబ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకుడు, నేషనల్ కోచ్, నేషనల్ రిఫరీ నావనంది రమేష్ మాట్లాడుతూ, మా వద్ద శిక్షణ పొందుతున్న విద్యార్థులు ప్రతిరోజూ కఠిన సాధన చేస్తూ తమ ప్రతిభను మెరుగుపరుచుకుంటున్నారు. ప్రతి సంవత్సరం ఒక్కో మెట్టు ఎదుగుతూ, గతంలో కేవలం బ్రాంజ్ పతకాలకే పరిమితమైన స్థితి నుంచి ఈసారి 3 బంగారు, 2 రజత పతకాలు సాధించడం ఎంతో గర్వకారణం. ఇది మాస్టర్ తైక్వాండో క్లబ్ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం అన్నారు. ఈ విజయంతో అకాడమీ పేరు జాతీయ స్థాయిలో మరింత ఉన్నత స్థాయికి చేరిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. పథకం అందుకున్న సిద్దిక్ ను పలువురు అభినందించారు.

# రైతులకు పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 19 :** ధర్మపురి మండలంలోని ధర్మపురి రైతు వేదికలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో  రైతులకు జీలుగ విత్తనాల ను జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనబట్ల దినేష్,ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి,మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు చిలుముల లావణ్య, లు పంపిణీ చేశారు. ఈ  సందర్భంగా వ్యవసాయ అధికారులు రైతులందరూ జీలుగ విత్తనాలను వాడి భూసారం పెంపొందించుకుని అధిక దిగుబడులు పొందాలన్నారు. ప్రభుత్వం 50 శాతం రాయితీపై జీలుగ విత్తనాలను రైతులకు అందించడం జరుగుతుందని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే విధంగా మండల వ్యవసాయాధికారి రాజ్ కుమార్ మాట్లాడుతూ  మండలంలో జీలుగ విత్తనాల పంపిణీ వచ్చే సోమవారం నుండి కొనసాగుతుందని విత్తనాలు కావాల్సిన రైతులు పట్టదార్ పాస్బుక్, ఆధార్ కార్డు జీరాక్స్  తప్పనిసరిగా తీసుకెళ్ళాలని కోరారు. ఒక బస్తా (30కేజీలు ) రూ. 2453 (50 శాతం రాయితీపై), రెండున్నర ఎకరాలకు ఒక బస్తా చొప్పున అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి ఎ డిఏ రామచందర్,మార్కెట్  వైస్ చైర్మన్ సంగ నర్సింహులు,మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్, ఎఈఓ నవ్య మరియు మండల రైతులు పాల్గొన్నారు.

# రైతులు సేంద్రీయ ఎరువులను వినియోగించాలి

**-రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలి**
**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**చురకలు విలేకరి,బీర్‌పూర్, మే 19 :** రైతులు సేంద్రీయ ఎరువులను విని యోగించాలని, రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. బీర్పూర్ మండలంలోని తుంగూరు గ్రామంలో గల ఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో తుంగూరు ఆగ్రెస్ రైతు సేవా కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు పచ్చిరొట్ట విత్తనాలను అధికారులతో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు డిమాండ్ ఉన్న సన్నరకాలను సాగు చేయాలని, ఆయిల్పామ్ పంటల వైపు మొగ్గు చూపాలని సూచించారు. జమును, జీలుగు, పెసర పంటలు వేసి సేంద్రీయ ముసు పెంచాలన్నారు. ఈ కార్యక్రమం లో ఏవో తిరుపతి, ఏఈవో అయ్యోరి వినోద్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు అర్ధకోట రాజ గోపాల్రావు, సర్పంచులు ఎలమట్ల హరీష్, తోట శ్రీనివాస్, సృజన సుశిన్, రైతులు, నాయకులు దోసారపు బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానఉపాధ్యాయునికి సన్మానం



**చురకలు విలేకరి ఇబ్రహిం పట్నం మే (19) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని ములరాంపుర్ గ్రామంలో ఎంపీపీ ఎస్ ప్రదానోపాధ్యయులు గన్నారపు ప్రవీణ్ కుమార్‌ను యామపుర్ లో శాలుతో  సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. 90శాతం కంటే ఎక్కువ హాజరును కొన సాగిస్తూ విధిపాట్ల ఉన్నత స్థాయి నిబద్ధతను కనపరుస్తూ అద్భుతమైన క్రమ బద్ధతను సందర్శించినందుకు పట్టుదలతో దాదాపు ప్రతిరోజు హాజరై విద్యార్థుల కు,తోటి ఉపాధ్యాయులకు ప్రశంసనీయమైన ఆధారాన్ని నెలకొల్పి నందుకు తెలంగాణ గవర్నమెంట్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ తరఫున ప్రశంస పత్రాన్ని అందుకున్నందుకు  ఈ కార్యక్రమంలో ఫకీర్ కోండాపుర్ గ్రామ సర్పంచ్ తోట రమేష్ ,పాఠశాల మాజీ చైర్మన్ సింగని మారుతి తదితరులు పాల్గొన్నారు.

## సజ్జ పంట దగ్ధం

**-రూపాయలు లక్ష నష్టం**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం మే (19) :** జగిత్యాల జిల్లా ఇబ్రహిం పట్నం మండలంలోని ఏర్దండి గ్రామనికీ చెందిన గుజ్జుల భూమారెడ్డి 8ఎక్టర్ల సజ్జా కంకి మంగళవారం అగ్నికి కాలిపోయింది.రైతు భూమారెడ్డి తెలిపిన వివరణ ప్రకారం తన వ్యవసాయ భూమిలో పది ట్రాక్టర్ల సజ్జ పంట కోసి ఆరబెట్టి పట్టించేందుకు సిద్ధంగా ఉంచగా పక్కనే ఉన్న పొలంలో గడ్డిని ఓ రైతు కాలబెట్టడంతో ప్రమాదవశాత్తు సజ్జ కంకికి నిప్పు అంట్టుకొని దగ్ధమైందని, రూపాయలు లక్ష నష్టం జరిగినట్లు రైతు పేర్కొన్నారు.ప్రభుత్వము  పంట నష్టము సహకారం అందించాలని స్థానిక నాయకులు కోరారు.

## నర్సింగాపూర్‌లో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు సహకరించాలి

**-ఎంపీ అర్వింద్‌ను కోరిన నర్సింగాపూర్ సర్పంచ్**



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 19 :** నర్సింగాపూర్ గ్రామంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు కోసం ఎంపీ అర్వింద్ సహకరించాలని ఆ గ్రామ సర్పంచ్ వంశీ, గ్రామస్తులు కోరారు. గ్రామ సర్పంచ్, పాలక వర్గం, ప్రజల ఆధ్వర్యంలో ఎంపీ అర్వింద్ కు వినతి పత్రం పంపించారు. నర్సింగాపూర్ గ్రామంలో ని 437 సర్వే నెంబర్ లో 3 వందల ఎకరాల భూమి ఉందని ఇందులో గతంలో వంద ఎకరాల భూమి కబ్జాకు గురయ్యిందన్నారు. అందులో కొందరు ఇటుక బట్టీల ను నిర్వహించే వారని వాటిని తొలగించి ప్రభుత్వం స్వాధీనం చేసుకొందన్నారు. ఇటీవలే ఇటుక బట్టీల నిర్వహణ కోసం తిరిగి కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా ఉండేందుకు ఇందులో కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేస్తే ప్రభుత్వ భూములను రక్షించిన వారావుతారని కోరారు.

## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన భూంపెల్లి రాజయ్య



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 19 :** రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను హైదరాబాద్ లో మంగళవారం కమాన్ పూర్ మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు భూంపెల్లి రాజయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కిష్టంపల్లె లో గల డ్రైనేజి నీరు బయటకు పంపించడం కోసం కిష్టంపల్లె నుండి పిల్లిపల్లె రోడ్డులో గల కే ఎన్ ఫంక్షన్ హాల్ వరకు నిర్మించుటకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ..వినతి పత్రం అందజేశారు.కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ యూసుఫ్ లల్లూ, సాగర్ల కొమురయ్యలతో పాటు తదితరులు ఉన్నారు.

## పెన్షన్ లబ్ధిదారుల ముఖచిత్ర ధ్రువీకరణ ప్రారంభం

**-కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్**



**చురకలు ప్రతినిధి కోరుట్ల,మే 19 :** కోరుట్ల పట్టణంలోని 13వ వార్డులో మంగళవారం పెన్షన్ లబ్ధిదారుల ముఖచిత్ర ధ్రువీకరణ కార్యక్రమాన్ని కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మే 16 నుంచి జూన్ 15 వరకు నెల రోజులపాటు కొత్త ముఖచిత్ర ధృవీకరణ విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో పాటు మున్సిపల్ కార్యాలయానికి వెళ్లేందుకు దూర ప్రయాణం చేయాల్సి వస్తుండటంతో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, వార్డు ప్రజల సౌకర్యార్థం స్థానికంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వారం రోజుల పాటు ఈ ధృవీకరణ కార్యక్రమం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. వార్డు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ ఆర్‌పి, పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వార్షిక రుణ ప్రణాళిక రూ. 3210.51 కోట్లు

**-కలెక్టర్ రాహుల్ శర్మ**




**చురకలు ప్రతినిధి,జయశంకర్ భూపాలపల్లి, మే 19 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 3210.51 కోట్లతో రూపొందించిన వార్షిక రుణ (క్రెడిట్) ప్రణాళిక పుస్తకాన్ని మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జరిగిన డిసిసి, డీఎల్ఆర్సీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో వ్యవసాయం, అనుబంధ రంగాల అభివృద్ధికి బ్యాంకుల ద్వారా పెద్దపీట వేసినట్లు తెలిపారు. రంగాల వారీగా రుణ కేటాయింపులు (రూ. కోట్లలో)రంగం కేటాయించిన నిధులు (రూ. కోట్లలో) పంట రుణాలు, మార్కెటింగ్ (ఫార్మ్ క్రెడిట్) రూ. 1273.51,వ్యవసాయ అనుబంధ రంగాలు (టర్మ్ లోన్లు) రూ. 762.61,మొత్తం వ్యవసాయ రంగం రూ. 2341.31,సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు రూ. 112.89,గృహ నిర్మాణం రూ. 82.00,సామాజిక మౌలిక వసతులు రూ. 22.28,విద్య రూ. 19.77,ఇతర రంగాలు & పునరుత్పాదక శక్తి రూ. 21.24,మొత్తం ప్రాధాన్య రంగం రూ. 2599.49,ప్రాధాన్యేతర రంగం రూ. 611.02,మొత్తం వార్షిక రుణ ప్రణాళిక రూ. 3210.51.

**స్థానిక పాడి పశువుల కొనుగోలుకే ప్రాధాన్యత ఇవ్వాలి : ఎమ్మెల్యే గండ్ర**

సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. స్వయం ఉపాధి కింద ఇచ్చే పాడి పరిశ్రమ యూనిట్లలో స్థానిక పశువుల కొనుగోలుకే ప్రాధాన్యత ఇవ్వాలని, ఇతర ప్రాంతాల నుండి తెచ్చే పశువులు ఇక్కడి వాతావరణాన్ని తట్టుకోలేక చనిపోతున్నాయని పేర్కొన్నారు. అలాగే రైతు భరోసా, రైతు భీమా, ఉపాధి హామీ నిధులను బ్యాంకులు ఇతర బాకీల కింద నిలుపుదల చేయవద్దని సూచించారు. అజాం నగర్,చల్లగరిగే, కొడవటంచ, గన్ పూర్ ప్రాంతాలలో కొత్త బ్యాంక్ బ్రాంచ్‌లను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, ఆర్బీఐ ఎల్డీఓ యశ్వంత్ సాయి, నాబార్డ్ డీడీఎం రవి, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, డిఆర్డిఓ బాలకృష్ణ, వివిధ శాఖల అధికారులు, బ్యాంక్ కంట్రోలర్లు పాల్గొన్నారు.

# అనుమతులు, నిబంధనలు పాటించని లాడ్జ్ సీజ్



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 19:** ధర్మపురి పట్టణంలో అనుమతి లేని నిబంధనలు పాటించని విజయలక్ష్మి లాడ్జ్ ను పోలీసులు, మున్సిపల్ కమిషనర్ అధికారులు మంగళవారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎలపాటి రాం నర్సింహారెడ్డి మాట్లాడుతూ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా లాడ్జీలు, గెస్ట్ హౌస్‌లపై జగిత్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పి కె.పురుషోత్తంరెడ్డి సూచనలతో ధర్మపురి పోలీసులు విజయలక్ష్మి గెస్ట్ హౌస్‌లో ట్రేడ్ లైసెన్స్ లేకుండా గెస్ట్ హౌస్ నిర్వహించి వచ్చిన వారి ఆధార్ కార్డులు మరియు పూర్తి వివరాలు సక్రమంగా నమోదు చేయక, సరైన సీసీటీవీ వ్యవస్థ ఏర్పాటు చేయక పోవడం వంటి అనేక నిబంధనల ఉల్లంఘనలు గుర్తించమని ప్రభుత్వ నిబంధనల ఉల్లంఘించిన విజయలక్ష్మి గెస్ట్ హౌస్‌పై ధర్మపురి మున్సిపల్ కమిషనర్ వారి సిబ్బంది విజయలక్ష్మి గెస్ట్ హౌస్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా కమర్షియల్ భవనంలో డొమెస్టిక్ విద్యుత్ మీటర్లను ఉపయోగిస్తున్న విషయంపై కూడా చర్యలు తీసుకోవాల్సిందిగా ధర్మపురి ఏఈ ఎలక్ట్రికల్ సీఐ ధర్మపురి రిక్విజేషన్ అందజేయడం జరిగింది. ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారు కూడా దానిపైన చర్య తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. పట్టణంలో కొన్ని లాడ్జీలు, గెస్ట్ హౌస్‌లు సరైన రికార్డులు నిర్వహించకుండా,గుర్తింపు కార్డులు తీసుకోకుండా,సంబంధిత వ్యక్తుల పూర్తి వివరాలు మరియు ఫోన్ నెంబర్లు నమోదు చేయకుండా నిర్వహించబడటం వల్ల అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం ఏర్పడుతుందని కావున నిర్వాహకులు నిర్లక్ష్యంగా శాంతిభద్రతలకు భంగం కలిగించడమే కాకుండా దుష్టశక్తులు,నేరగాళ్లు మరియు అనుమానాస్పద వ్యక్తులకు ఆశ్రయం కల్పించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కావున ధర్మపురి పరిధిలోని అన్ని లాడ్జీలు, గెస్ట్ హౌస్‌లు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ పొందడం, వచ్చిన వారి పూర్తి వివరాలు నమోదు చేయడం, ఆధార్ లేదా ఇతర గుర్తింపు కార్డులు తీసుకోవడం, సీసీటీవీ కెమెరాలను సక్రమంగా నిర్వహించడం మరియు ప్రభుత్వ నిబంధనలు పూర్తిగా పాటించడం అవసరమని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం కొనసాగుతుందని సిఐ పేర్కొన్నారు. ధర్మపురి ఎస్ఐ జి. మహేష్,సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**చురకలు విలేకరి, బీర్పూర్, మే 19 :** అభివృద్ధి, సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం బీర్పూర్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే డా.సంజయ్ స్థానిక ప్రజాప్రతినిధులతో కలసి హజరయ్యారు. ఈ సందర్భంగా కోల్వాయి గ్రామంలో రూ.10లక్షలతో నిర్మించనున్న శ్రీరాఘవేంద్ర, శ్రీరామ మహిళ సమాఖ్య భవనాల శంఖుస్థాపన చేశారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ.10లక్షలతో నిర్మించే సిసిరోడ్డుకు భూమిపూజ చేశారు. అనంతరం తుంగూరు గ్రామంలోని ఆర్.ఆర్ ఫంక్షన్లో మండలానికి చెందిన 33 మంది లబ్దిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను, 16 మంది లబ్దిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కేడిసిసి జిల్లా సభ్యులు ముప్పాళ్ళ రామచందర్ రావు, సర్పంచ్ రంగు లక్ష్మణ్, పిఎసిఎస్ చైర్మన్ నవీన్ రావు, ఎంపిడిఓ భీమేష్, తహసీల్దార్ సుజాత,మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు అర్షకోట రాజగోపాల్ రావ్ ,సర్పంచులు, ఎలమట్ల హరీష్, తోట శ్రీనివాస్, సృజన సుచిన్, వ్యవసాయ అధికారి తిరుపతి, ఎఈవో వినోద్, నాయకులు దోసారపు బుచ్చన్న వార్డు సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 19 :** రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని జైపూర్ మండలం టేకుమట్ల, షెట్‌పల్లి, కుందారం,గంగిపల్లి గ్రామ పంచాయతీలను పర్యటించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ, సంక్షేమ పథకాల అమలు, ఉపాధి హామీ, పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. టేకుమట్లలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా అవసరమైన లారీలను వెంటనే సమకూర్చాలని సంబంధిత రవాణా కాంట్రాక్టర్లు,అధికారులను ఆదేశించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం త్వరితగతిన కొనుగోలు చేసి మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి నిర్దేశిత విస్తీర్ణంలో ఇంటి నిర్మాణ పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని, ఆ దిశగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. షెట్‌పల్లి వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, హమాలీలు, లారీల సమన్వయంతో ధాన్యం తరలింపును వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు కుందారం గ్రామంలోని ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించి కార్మికులతో మాట్లాడారు. పనులు నాణ్యతతో చేపట్టడంతో పాటు కార్మికులకు సమయానికి వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఒక మహిళ తన భర్త మరణించడంతో ఉపాధి హామీ పథకం కూలి డబ్బులు బ్యాంక్ ఖాతాలో నిలిచి పోయాయని, ఇప్పించాలని కోరగా వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారా యణ, మండల పంచాయతీ అధికారి బాపులను ఆదేశించారు. గంగిపల్లి గ్రామపంచాయతీని సందర్శించి పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు. గ్రామంలో అంతర్గత రహదారులు,మురుగు కాలువల శుభ్రత, చెత్త సేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి ధర్మారాణి, ఏపీఎం సంతోష్, పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

## -కలెక్టర్ కుమార్ దీపక్

**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 19 :** వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని హాజీపూర్ మండలం సబ్బపల్లి లోని గోదాము, నస్పూర్ మండల కేంద్రంలోని గోదాము,లక్షెట్టిపేట మండలం గుల్లకోట లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం,వెంకట్రావుపేట లోని గోదాము,లక్ష్మీపూర్‌లలో గల రైస్ మిల్లులను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్,దండేపల్లి మండలం కన్నేపల్లిలో గల రైస్ మిల్లును మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు, నిల్వ, తరలింపు ప్రక్రియలను పరిశీలించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు.కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా త్రాగునీరు,నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు,తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు.వరిధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని, కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు,గోదాములకు తరలించాలని తెలిపారు.రైస్ మిల్లుల నిర్వాహకులు కొనుగోలు కేంద్రాలనుండి వచ్చిన ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని,ఇందుకు అవసరమైన హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు.రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన నిర్దేశిత లక్ష్యాలను పూర్తిస్థాయిలో త్వరగా సాధించే విధంగా అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.లారీల యజమానులు ధాన్యం తరలింపులో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. గోదాములకు తరలించిన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని, తదుపరి ఆదేశాల ప్రకారం తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్చర్ అకాడమీ

# గౌరవ అధ్యక్షులుగా డా.సి,హెచ్,శంకర్ ముదిరాజ్










**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 19 :** జాతీయస్థాయిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్చరల్ అకాడమీ నిర్మాణండాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్చరల్ అకాడమీకి నూతనకార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది, జాతీయ,గౌరవాధ్యక్షులుగా డాక్టర్ సి. హెచ్ శంకర్ ముదిరాజ్, ముఖ్య సలహాదారులుగా సూర్యదేవర వెంకటేశ్వరరావు, సూర్యదేవర జ్యోతి, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్చరల్ అకాడమీకి నూతనంగా అధ్యక్ష కార్యదర్శులతో పాటు కోర్ కమిటీ సభ్యులను త్వరలోనే ఎన్నుకోవడం జరుగుతుంది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తోపాటు కేరళ ,ఢిల్లీ ప్రాంతాల్లో రెండు దశాబ్దాలు ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టి, ,తమ కళారూపాల ద్వారా ప్రజలను చైతన్యవంతం చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్చరల్ అకాడమీనీ జాతీయస్థాయిలో విస్తరించేందుకు కార్యవర్గం నిర్ణయం తీసుకుంది, ఇందులో భాగంగా అన్ని రాష్ట్రాలలో కల్చరల్ అకాడమీకి నూతన కార్యవర్గాలను ఎన్నుకోవడంతోపాటు జాతీయ స్థాయికి కూడా త్వరలోనే నూతన కార్యవర్గాన్ని కోర్ కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరుగుతుంది.బొంకూరి మధు అధ్యక్షులు,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్చర్ల అకాడమీ,సంకే రాజేష్ కార్యనిర్వాహక అధ్యక్షులు,జొన్నల రవీందర్ ముదిరాజ్ ,ప్రధాన కార్యదర్శిలను ఎన్నుకున్నారు.

# జిల్లాలో ఇసుక అక్రమ త్రవ్వకాలు పూర్తిగా నిర్మూలించాలి : కలెక్టర్ భవేశ్ మిశ్రా



**చురకలు ప్రతినిధి, నిర్మల్, మే,19 :** జిల్లాలో ఇసుక అక్రమ త్రవ్వకాలు పూర్తి స్థాయి లో నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళ వారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇసుక రీచ్‌లను గుర్తించాలన్నారు.అక్రమ ఇసుక త్రవ్వకాలని పూర్తిస్థాయిలో నివారిస్తామని చెప్పారు. కేవలం మన ఇసుక వాహనం యాప్ ద్వారానే ఇసుక అమ్మకాలు పారదర్శకంగా జరగాల న్నారు. ఇసుక అక్రమ తవ్వకాలు జరగకుండా చూడాలన్నారు. ఇసుక అక్రమ తవ్వకాలు చేపట్టినా, రవాణా చేసిన చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో నిఘా ఉంచాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, భూగర్భ జల అధికారి శ్రీనివాస బాబు, డిపిఓ శ్రీనివాస్, రాయల్టీ ఇన్స్పెక్టర్ ఆనంద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో ఐకెపి వివోఏల సమ్మె



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 19 :** ఐకెపి వివోఏ లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించడంతోపాటు అర్హులైన వివోఏలకు సీసీలుగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బెల్లంపల్లి మండల పరిషత్ కార్యాలయంలోని మండల ఐకెపి ఎమ్మెస్ కార్యాలయం ఎదుట వివో ఏలు సమ్మె చేశారు. ఐకెపి వివోఏలకు రూ 20 వేల వేతనాన్ని చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 58 ని సవరించి ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. లేనట్లయితే తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం అయ్యేవరకు నిరవధిక సమ్మెను చేపడతామని హెచ్చరించారు. ఈ సమ్మె కార్యక్రమంలో మండల ఐకెపి వివో ఏ గౌరవ అధ్యక్షులు పొట్ట పోశం, కార్యదర్శి మహేష్, ఉపాధ్యక్షులు గొర్లపల్లి రాజం లతో పాటు పలువురు వివో ఏలు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 19 :** కేంద్రరాష్ట్ర పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి అని జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్ దయ అరుణ అన్నారు. పెద్దపల్లి మండల జాగృతి మండల సమాఖ్య నందు జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ మహిళా అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరుస్తున్న పథకాల పై, మహిళ హక్కులు, చట్టాలు, పర్సనల్ హైజీన్, టోల్ ఫ్రీ నెంబర్లు 1098, 181, 14567, 155326, మిషన్ వాస్తల్య స్కీం యొక్క ఉపయోగం, బాల్య వివాహల నిరోధిక చట్టం, పోస్కో చట్టం, పని ప్రదేశాలలో లైంగిక వేధింపులు చట్టం, మహిళ, శిశు, దివ్యాంగ మరియు వయోవృద్ధుల శాఖ సేవల గురుంచి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏటీఎం సిహెచ్. శాంతి, మండల సమఖ్య ఆఫీసు బ్యారియర్స్, వి ఓ ఆఫీసు బ్యారియర్స్ మరియు మహిళలు పాల్గొన్నారు.

# కొండపాకలో ఉచిత వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం



**చురకలు విలేఖరి వీణవంక మే 19 :** వీణవంక మండలం కొండపాక గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉచిత వేసవి శిక్షణా శిబిరం ప్రారంభించారు.ఈసందర్భంగా ఉపాధ్యాయుడు రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీషు,గణితం, యోగ,ఆటలు,నీతి కథలు బోధించడం జరుగుతుందనీ పేర్కొన్నారు. సర్పంచ్ వీరస్వామి,విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు మెడికల్ షాప్‌ల బంద్ విజయవంతం చేయండి



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 19 :** ఆల్ ఇండియా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ పిలుపు మేరకు నేడు (బుధవారం) బెల్లంపల్లిలో మెడికల్ షాప్ ల బంద్ నిర్వహిస్తున్నట్లు బెల్లంపల్లి మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు సజ్జన్ శర్మ, కార్యదర్శి పెద్ది రాజేందర్, కోశాధికారి దొంతున రామకృష్ణ లు తెలిపారు. దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపు మేరకు మెడికల్ షాప్ ల బంద్ చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఆన్లైన్ మందుల అమ్మకాలను (ఈ ఫార్మసీలు) ప్రోత్సహించే జి ఎస్ ఆర్ 817(ఇ) నిబంధనలను ఉపసంహరించుకోవాలని, అదేవిధంగా ఆన్లైన్ విక్రయాలను పూర్తిగా నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. కార్పొరేట్ సంస్థల భారీ డిస్కౌంట్లు, ధరల దోపిడీకి వ్యతిరేకంగా, నకిలీ మందుల నివారణ కోసం ఈ సమయంలో పాల్గొంటున్నట్లు స్పష్టం చేశారు.

# ఈ నెల 20 నుండి 28 వరకు శ్రీమహాభారత జ్ఞాన యజ్ఞం

**-ప్రతిరోజు ఉదయం 9:00 గంటల నుండి 12:00 గంటల వరకు 2:00గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు బ్రహ్మశ్రీ డాక్టర్ గార్రె పల్లి మహేశ్వర శర్మ గారిచే ప్రవచనాలు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 19 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం లోని కిషన్ దాస్ ఎల్లారెడ్డిపేట సత్సంగ సదనంలో పురుషోత్తమమాసం సందర్భంగా బుధవారం జేష్ఠ శుక్ల చవితి నుండి ఈనెల 20నుండి జేష్ఠ శు క్ల ద్వాదశి 28వ తేదీ వరకు శ్రీ మహాభారత జ్ఞానయజ్ఞం నిర్వహిస్తున్న ట్లు సత్సంగ సదనం శ్రీశ్రీశ్రీ సరస్వతి గోవిందా రాజుల చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు శ్రీ బ్రహ్మచారి లక్ష్మారెడ్డి తెలిపారు.బుధవారం ఉదయం 6:00 గంటల నుండి 9:00 గంటల వరకు గణపతి హోమం రుద్ర హోమం జరుగును ప్రతిరోజు రుద్రాభిషేకం అర్చన జరుగును.ఈ సందర్భంగా శ్రీ శృంగేరి శారదపీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మ భక్తులకు ప్రవచనాలు బోధిస్తారు. ప్రతిరోజు ఉదయం 9:00 గంటల నుండి 12:00గంటల వరకు అదేవిధం గా 2:00గంటల నుండి 4:00 గంటల వరకు ప్రవచనాలు చెప్పడం జరుగు తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో' పాల్గొన్న భక్తకోటికి అన్నప్రసాద వితరణ ఉంటుందని పేర్కొన్నారు.బ్రహ్మీ బూతు లైన భక్త శ్రీశ్రీశ్రీసరస్వతి గోవిందరాజుల ఆశీస్సు లతో 1960 నుండి ఇటీ సత్సంగ సదనం ద్వారా 65 సంవత్స రాలలో 1008 భక్త సంఘాలను నెల కోల్పినా డని తెలిపారు. శ్రీ మహాభారత జ్ఞాన యజ్ఞం కరపత్రాలను సత్సంగ సదనం శ్రీ శ్రీ శ్రీ సరస్వతీ గోవిందా రాజుల చారిటేబుల్ ట్రస్ట్ అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్ గుప్తా,భక్త సంఘం ప్రతినిధిలు నగుభోతు లక్ష్మీ నారాయణ గుప్తా రామ్ రెడ్డి అంజమ్మ బండారి బాలెడ్డి మేఘి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్ సీటు సాధించిన ఆర్ఎంపీ కుమారుడు, కూతురు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 19 :** ఓ ఆర్ఎంపీ కుమారుడు కూతురు ఎంబీబీఎస్‌లో సీటు సాధించి పలువురి ప్రశంసలు అందుకుంటు న్నారు పలువురికి ఆదర్శంగా నిలిచారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం నారాయణ పూర్ గ్రామానికి చెందిన పాముల శ్రీనివాస్,లత దంపతు ల కుమారుడు పవన్ సాయి, కూతురు పావని నీట్ లో ప్రతిభ కనబరిచారు. శ్రీనివాస్ లత దంపతుల కుమారుడు గత సంవత్సరం ఎంబిబిఎస్ సీట్ సాధించగా వారి కూతురు పావని పటాన్ చెరువులోని టీఆర్ఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో ఎంబీబీఎస్ సీటు సాధించింది.తండ్రి



శ్రీనివాస్ ఆర్ఎంపీ వైద్యుడు కాగా తల్లి లత గృహిణి.పావని పదోతరగతి వరకు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో, హైదరాబాద్ నారాయణ కళాశాలలో ఇంటర్ మీడియట్ చదివి ఉత్తీర్ణురాలై యింది.తన తండ్రి శ్రీనివాస్ పాతికేండ్లు గా గ్రామంలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ ఆమేను ప్రోత్సహిస్తూ చదివి స్తున్నారు.అది ఆమేలో స్పూర్తినిచ్చింది అదే స్పూర్తితో పావని పట్టుదలతో చదివి ఎంబీబీఎస్ లో సీటు సాధించి తనను కని పెంచిన తల్లిదండ్రుల కన్న కలను నెరవేర్చింది.పీజీలో స్పెషలైజేషన్ చేసి నిరుపేదలకు వైద్య సేవలందిస్తానని ఎంబిబిఎస్ సీట్ సాధించిన విద్యార్థి పావని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.తన కుమారుడు పవన్ సాయి కూడా ఎంబీబీఎస్ విద్యాభ్యాసం చేస్తుండడంతో తల్లిదండ్రులు ఇద్దరూ తమ సంతోషాన్ని మీడియాతో పంచుకున్నారు. తమ గ్రామానికి చెందిన ఆర్ ఎం పి వైద్యులు శ్రీనివాస్, లత దంపతులతో పాటు కుమారుడు పవన్ కూతురు పావనిలు వైద్య వృత్తిని ఎంచుకొని ఎంబిబిఎస్ చేయడాన్ని పలువురు గ్రామస్తులు ఆ కుటుంబాన్ని అభినందిస్తున్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

**-కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్-**

**-ప్రెస్ క్లబ్ అని నిర్ణయం భేష్**

**-ప్రజా సమస్యల పరిష్కారానికి వారధిగా జర్నలిస్టులు**

**-బాధిత జర్నలిస్ట్ కుటుంబానికి ప్రమాద భీమా పోస్టల్ బాండ్ అందజేసిన ప్రణవ్**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మే 19 :** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షే మానికి కట్టుబడి ఉందని, జర్నలిస్టుల అక్రిడేషన్లు, నివేశన స్థలాలను ఒక్కొక్క టిగా పరిష్కరిస్తూ వస్తోందని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ అన్నారు. హుజురాబాద్ ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం స్థానిక హుజురాబాద్ క్లబ్ లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా ప్రణవ్ హాజరయ్యారు.ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన పాత్రికేయుడు చిర్ర సుదర్శన్ కుటుంబానికి పోస్టల్ శాఖ ప్రమాద బీమా ద్వారా వచ్చిన ఇన్సూరెన్స్ బాండ్‌ను బాధిత కుటుంబా నికి ప్రణవ్ అందజేశారు.సుదర్శన్ మృతికి రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ జర్నలిస్టు మిత్రులను అందరినీ ఒకే చోట కలవడం సంతోషంగా ఉందని, విద్య, వైద్య విషయంలో తన సహకారం జర్నలిస్టులకు ఎప్పుడు ఉంటుందని హామీ ఇచ్చారు.తన దృష్టికి తీసుకువచ్చి న సమస్యలను పరిష్కారం అయ్యే విధం గా కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వా నికి ప్రజలకు జర్నలిస్టులు వారధిగా పనిచేయాలని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించాలని కోరారు.

**ప్రణవ్ కు కృతజ్ఞతలు**

బాధిత జర్నలిస్టు చిర్ర సుదర్శన్ కుటుంబసభ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ నేత వొడితలప్రణవ్ జర్నలిస్టు కుటుంబా లకు పెద్దదిక్కుగా వ్యవహరించారని, ప్రెస్ క్లబ్ విజ్ఞప్తి మేరకు వెంటనే స్పందించి సభ్యులకు ఇన్సూరెన్స్ డబ్బులు తానే స్వయంగా చెల్లించారని తద్వారా బాధిత జర్నలిస్టు కుటుంబానికి న్యాయం జరిగిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

**ఉత్తమ విద్యార్థులకు సన్మానం**

హుజురాబాద్ పట్టణంలో వివిధ పాఠశాలల్లో పదవతరగతిలో అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థులను కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్ సన్మానిం చారు.విద్యార్థులు భవిష్యత్తులోనూ బాగా చదివి తల్లిదండ్రులకు గురువులకు హుజురాబాద్ కు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. విద్యతోనే పేదరికాన్ని జయించగలమని, అత్యున్నత స్థానాలకు ఎదగగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాయిత రాములు, ప్రధాన కార్యదర్శి రవీందర్, కార్యవర్గం, పాత్రికేయులు, ప్రెస్ క్లబ్ సభ్యులు, జర్నలిస్ట్ యూనియన్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మాజీ సర్పంచ్ నర్సయ్య



**చురకలు విలేఖరి వీణవంక మే 19 :** వీణవంక మండలం రెడ్డిపల్లి బస్టాండ్ కూడలి మీదుగా అధిక బరువు తో నిత్యం వందలాది ఇసుక లారీలు రాక పోకలు సాగించడం మూలంగా రోడ్డుమొత్తం భారీ గుంతలు ఏర్పడి కనీసం వాహనాలు కూడా వెళ్ళలేని విదంగా అత్యంత ప్రమాదకరంగా మారింది. ప్రమాదాలు జరుగుతున్నాయని పరిస్థితిని గమనించిన రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య తన సొంత ఖర్చుతో రోడ్డు పైన గుంతలు పూడిచిన మాజీ సర్పంచ్ కి గ్రామస్తులు, వాహదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతులకు అవగాహన కల్పించిన శాస్త్రవేత్తలు



**చురకలు విలేఖరి వీణవంక మే 19 :** రైతుముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా మంగళవారం వీణవంక క్లస్టర్ పరిధిలోని గ్రామాలకు చెందిన రైతులకు వ్యవసాయ రంగం పై అవగాహనా కల్పించారు.ఏఎస్ ఆర్ జగిత్యాల శాస్త్రవేత్త మధుకర్ మాట్లాడుతూ వరి పంటలో రకాలు, ఎరువుల వాడకం, పంటల యాజమాన్యం, పంటలలో రోగాలు, చీడపీడలు నివారణ విధానం వివరించారు.ఏవో గణేష్, ఏఈఓ గౌతమి, రైతులు పాల్గొన్నారు.

## జిల్లాలో డ్రగ్స్,గంజాయి నిర్మూలనకు ప్రత్యేక తనిఖీలు

**-మత్తు పదార్థాల విక్రయాలు,రవాణాపై కఠిన చర్యలు తప్పవు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 19 :** ఎల్లారెడ్డిపేట మండలంలోని కిరాణా, పాన్ షాప్స్,బస్టాండ్ పరిసర ప్రాంతాలలో డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా మరియు విక్రయాలను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు ఈరోజు పోలీసు అధికారులు నార్కోటిక్ సహాయంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు, బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు.జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీసులు నిరంతరం ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.ప్రజల సహకారంతోనే మత్తు పదార్థాల నిర్మూలన,భద్రతా చర్యలు మరింత సమర్థవంతంగా కొనసాగుతాయని అధికారులు పేర్కొన్నారు.



## మహిళపై దాడి చేసిన సర్పంచ్ మేడ రాజయ్య పై చర్య తీసుకోవాలి




**మంథని, మే 19 (చురకలు ప్రతినిధి) :** మంథని మండలం గోపాలపూర్ సర్పంచ్ మేడ రాజయ్య తనపై దాడికి పాల్పడ్డాడని అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితురాలు మేడ విజయ మంథని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. మంగళవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తన అత్తమామలు సంపాదించిన వ్యవసాయ భూమికి సంబంధించి కొంతకాలంగా వివాదం కొనసాగుతోందని, ఈ విషయమై మంథని కోర్టులో కేసు కూడా నడుస్తోందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని మనసులో పెట్టుకుని గోపాలపూర్ గ్రామ సర్పంచ్ మేడ రాజయ్య తనపై కక్ష పెంచుకున్నాడని ఆరోపించింది. తాను ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో మేడ రాజయ్య తన ఇంటి వద్దకు వచ్చి దుర్భాషలాడుతూ ఇంట్లోకి ప్రవేశించాడని తెలిపింది. అనంతరం తన వెంట తెచ్చుకున్న కర్రతో దాడి చేసి ఎడమ భుజం, ఎడమ చేతి భాగం, పక్కటెముకల వద్ద గాయపరిచినట్లు ఫిర్యాదులో పేర్కొంది. అంతేకాకుండా గొంతు పట్టుకుని చంపేస్తానంటూ బెదిరింపులకు పాల్పడినట్లు ఆరోపించింది. అడ్డు వచ్చిన వారిపైనా మేడ రాజయ్య, అతని భార్య ఓదమ్మ, కుమారుడు సత్యనారాయణ దుర్భాషలాడుతూ దాడికి దిగేందుకు ప్రయత్నించినట్లు బాధితురాలు తెలిపింది. తనపై దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని బాధితురాలు మంథని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జాతీయ టైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం సాధించిన అయేషా మారియం

**-కోరుట్లకు కీర్తి తీసుకొచ్చిన యువ క్రీడాకారిణి**



**చురకలు ప్రతినిధి కోరుట్ల మే 19 :** తెలంగాణ రాష్ట్రంలోని జోగులాంబ గద్వాల్ జిల్లాలో ఈ నెల 15 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించిన 16వ జాతీయ స్థాయి ఓపెన్ టైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో కోరుట్ల పట్టణానికి చెందిన అయేషా మారియం అద్భుత ప్రతిభ కనబరిచి రజత పతకాన్ని కైవసం చేసుకుంది. 24 కేజీల విభాగంలో పోటీపడిన అయేషా జాతీయ స్థాయిలో తొలిసారి పాల్గొన్నప్పటికీ అనుభవజ్ఞులైన ప్రత్యర్థులతో ధైర్యంగా పోరాడి కేవలం ఒక్క పాయింట్ తేడాతో స్వర్ణ పతకాన్ని చేజార్చుకొని రజత పతకం సాధించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా మాస్టర్ తైక్వాండో క్లబ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకుడు, నేషనల్ కోచ్, నేషనల్ రిఫరీ నావనంది రమేష్ మాట్లాడుతూ అయేషా ప్రదర్శనపై హర్షం వ్యక్తం చేశారు. క్రమశిక్షణతో ప్రతిరోజూ కఠిన సాధన చేస్తున్న విద్యార్థులు ఒక్కో మెట్టు ఎదుగుతూ జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంటున్నారని తెలిపారు. గతంలో కేవలం కాంస్య పతకాలకే పరిమితమైన అకాడమీ ఈసారి 3 స్వర్ణ, 2 రజత పతకాలు సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఇది మాస్టర్ తైక్వాండో క్లబ్ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయమని ఆయన అన్నారు. అయేషా సాధించిన ఈ విజయం ద్వారా అకాడమీకి జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు లభించిందని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జి. సంతోష్ కుమార్, గంగారావు, ఎలుగందుల అజయ్, ఎండీ యాసిన్ పాల్గొని అయేషా మారియంతో పాటు విజేత క్రీడాకారులను అభినందించారు.



## ముత్యంపేట నిజాం చక్కెర కర్మాగారం పునఃప్రారంభించాలి

**-రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు : జువ్వాడి కృష్ణారావు విజ్ఞప్తి**



**చురకలు ప్రతినిధి కోరుట్ల మే 19 :** కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మల్లాపూర్ మండలం ముత్యంపేటలో ఉన్న నిజాం చక్కెర కర్మాగారాన్ని వెంటనే పునఃప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కోరారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ, గత టీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీ మూసివేయబడటంతో వేలాది మంది రైతులు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అప్పటి కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడు, ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు తాము అందరం కలిసి షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం ధర్నాలు, ఆందోళనలు నిర్వహించిన విషయాన్ని మంత్రికి గుర్తు చేసినట్లు తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కర్మాగారాన్ని తిరిగి ప్రారంభిస్తే చెరకు సాగుకు ప్రోత్సాహం లభించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. నిజాంచక్కెరకర్మాగారం పునరుద్ధరణ పనులపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారని, త్వరలోనే దీనిపై చర్యలు తీసుకునే దిశగా చర్చలు జరుపుతామని హామీ ఇచ్చినట్లు జువ్వాడి కృష్ణారావు తెలిపారు.

## పశువుల అక్రమ రవాణాపై నిఘా

**-చెక్ పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేసిన కరీంనగర్ సీపీ గౌష్ ఆలం**

**-రిజిస్టర్‌లు, సీసీ కెమెరాల పనితీరు పరిశీలన**

**-ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సిబ్బందికి ఆదేశం**



**చురకలు ప్రతినిధి, కరీంనగర్,మే 19 :** రానున్న బక్రీద్ పండగను పురస్కరించుకుని పశువుల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా గట్టి నిఘా ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ (సీపీ) గౌష్ ఆలం ఐపీఎస్ గారు మంగళవారంనాడు కమిషనరేట్ పరిధిలోని పలు పోలీస్ చెక్ పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కరీంనగర్ రూరల్ డివిజన్ పరిధిలోని కొత్తపల్లి మండలం చింతకుంట, గంగాధర మండలం తుర్కాసినగర్, మరియు చొప్పదండి మండలంలోని ఆర్నకొండ వద్ద ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా చెక్ పోస్టులను సీపీ స్వయంగా సందర్శించి, భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. తనిఖీల్లో భాగంగా సీపీ గౌష్ ఆలం కింది అంశాలను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు:క్షుణ్ణంగా వాహనాల తనిఖీ: చెక్ పోస్టుల గుండా వెళ్లే ప్రతి అనుమానాస్పద వాహనాన్ని, ముఖ్యంగా రవాణా వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. చట్టవ్యతిరేకంగా పశువులను తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రికార్డుల పరిశీలన: చెక్ పోస్టులలో నిర్వహిస్తున్న తనిఖీ రిజిస్టర్ లను నిశితంగా పరిశీలించి, ప్రతి వాహనం వివరాలను నమోదు చేయాలని సూచించారు. సీసీ కెమెరాల నిఘా: చెక్ పోస్టుల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును గమనించారు. నిరంతరం నిఘా కొనసాగేలా సాంకేతికతను ఉపయోగించుకోవాలన్నారు. సిబ్బందికి వసతులు: చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి కల్పించిన మౌలిక వసతులను సీపీ పరిశీలించారు. ఎండ తీవ్రత దృష్ట్యా సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని, వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. చట్టాన్ని అతిక్రమించి పశువుల అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా సీపీ స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో సీపీ వెంట ట్రైనీ ఐపిఎస్ సోహం సునిల్, రూరల్ ఏసీపీ విజయ కుమార్, ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్, ప్రదీప్ కుమార్, ఎస్సైలు సాంబమూర్తి, వంశీకృష్ణ, నరేష్ రెడ్డి స్థానిక పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## దళిత బంధు గ్రౌండింగ్ ప్రారంభం

**-హుజూరాబాద్లో కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్ చిత్రపటానికి పాలభిషేకం**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మే 19 :**

దళితుల పట్ల కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ప్రేమ ఉందని, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం పనిచేస్తుందని హుజూరాబాద్ కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, పాలకవర్గం, దళిత నాయకుల ఆధ్వర్యంలో దళిత బంధు గ్రౌండింగ్ ప్రక్రియ ప్రారంభానికి కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు, ఇంచార్జి మంత్రులు, హుజురాబాద్ ఇంచార్జి వొడితల ప్రణవ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి మిఠాయిలు పంచుతూ సంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎస్సీ వర్గీకరణ చేసిందని తాజాగా ఎన్నికల లేకున్నప్పటికీ రాజకీయాలకు అతీతంగా దళిత బంధు లబ్ధిదారుల కోరిక మేరకు దళిత బంధు గ్రౌండింగ్ ప్రక్రియ మొదలుబెట్టబోతున్నామని తెలిపారు. దళారులకు ఎలాంటి అవకాశం లేకుండా పారదర్శకంగా ఈ పథకం అందరికీ అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ కాంగ్రెస్ నాయకులు, దళిత సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొనుగోలు చేసిన వరి ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలి

**-మిల్లులకు ధాన్యంతో వచ్చిన లారీలను త్వరగా అన్లోడ్ చేసి పంపించాలి**

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 19 :** కొనుగోలు చేసిన వరి ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలని, మిల్లులకు ధాన్యంతో వచ్చిన లారీలను త్వరగా అన్లోడ్ చేసి పంపించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు.జిల్లాలో వరిధాన్యం కొనుగోళ్ల సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలనే ఉదేశ్యంతో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మంగళవారం పెగడపెల్లి మండలం నంచర్ల, దేవి కొండ, రాం నగర్ గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎండపెల్లి మండల కేంద్రంలోని వాయుపుత్ర రైస్ మిల్, గుల్ల కోట గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకంవేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం తూకం,నిల్వ మరియు రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు అవసరం మేరకు అందుబాటులో ఉంచుకొని ప్యాడీని ప్రొటెక్ట్ చేయాలన్నారు.జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు, నిల్వలు మరియు మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.రైస్ మిల్లుల లో ధాన్యం నిల్వలు, మిల్లింగ్ ప్రక్రియ, లోడింగ్ మరియు అన్లోడింగ్ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ పరిశీలించి సంబంధిత అధికారులను, మిల్లర్లను వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిల్లుల వద్ద ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు. విక్రయించిన ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, డిసిఎస్వో జితేందర్ రెడ్డి, తహసీల్దార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే రేవంత్ రెడ్డి లక్ష్యం



**చురకలు ప్రతినిధి కోరుట్ల, మే,19 :** మహ్మద్ రయిసోద్దీన్ మెట్‌పల్లి కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు మహ్మద్ రయిసోద్దీన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కౌన్సిలర్లతో కలిసి పార్టీ కార్యాలయంలో మంగళవారం పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మహ్మద్ రయిసోద్దీన్ మాట్లాడుతూ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నికార్సైన కాంగ్రెస్ కార్యకర్త అని కాంగ్రెస్ పార్టీలో చేరిన నాటి నుంచి పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశారని పేర్కొన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించారని తెలిపారు.రాబోయే 2029 ఎన్నికల్లో రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి చేయడమే రేవంత్ రెడ్డి లక్ష్యమని కేంద్రంలో బీజేపీని ఓడించే పోరాటంలో ఆయన ప్రధాన పాత్ర పోషిస్తారని అన్నారు. ప్రజల ముందుకు బీజేపీ నాయకుల కుటిల రాజకీయాలను తీసుకువస్తున్నందుకే ప్రెస్‌మీట్‌లో బీజేపీ నాయకులు ఆత్మరక్షణ ధోరణిలో మాట్లాడారని విమర్శించారు. సువేందు అధికారి అంశాన్ని ప్రస్తావించడం ద్వారా తమ అసమర్థతను బయటపెట్టుకున్నారని ఆరోపించారు.మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ తరపున ధర్మపురి అరవింద్ వ్యాఖ్యలను తీవ్రస్థాయిలో ఖండిస్తున్నామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కౌన్సిలర్లు బత్తుల నరేష్, ఖాజా అజీమ్, పందిరి రమేష్, గుడిగంధుల అజయ్, రెబ్బస్ మహేష్, నునుగొండ నరేష్, షేక్ ముఖీమ్, ఫసీ బేగ్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పెంట ప్రణయ్, బర్ల వంశీ, బర్ల సూరి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు

**-గత ప్రభుత్వంలో ఉన్న సమస్యలు ఇప్పుడు లేవు**

**-జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంఘనబట్ల దినేష్**



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 19 :** ధర్మపురి మండలం తో పాటు ధర్మపురి నియోజకవర్గంలో అన్ని ప్రభుత్వ వరి ధాన్య కొనుగోలు కేంద్రాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేవని రైతులు ఈసారి అత్యధికంగా దిగుబడి సాధించడంతో కొనుగోలు కొంత జాప్యం అవుతున్నాయని జగిత్యాల జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ సంగనభట్ల దినేష్ తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలుముల లక్ష్మణ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంగ నర్సింహులుతో కలిసి ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతులకు అనేక ఇబ్బందులకు గురిచేసి రైతులకు సంకెళ్లు వేసిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. నేడు రైతుల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన చేస్తుందని రైతులకు ఎక్కడ ఇబ్బందులు లేవని పేర్కొన్నారు.నాడు కమిషన్లు తీసుకొని ప్రజలను ఇబ్బంది పెట్టినవారు నేడు కమిషన్ల గురించి మాట్లాడం సిగ్గుచేటని కమిషన్ లు తీసుకున్నది మీరు కదా అని ప్రశ్నించారు.బిఆర్ఎస్ నాయకులు స్థాయి మించి విమర్శ చేస్తే సహించమ న్నారు. ముఖ్యమంత్రిని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను స్థాయి మరచి విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.నాయకులు అగౌరవం గా మాట్లాడుతూ ఏకవచనంతో సంబోధిస్తున్నారని గౌరవంగా మాట్లాడడం నేర్చుకోవాలి అన్నారు.గత సంవత్సరం కంటే ఈ సీజన్లో రైతులకు వరి ధాన్యం ఎక్కువగా పండిందని దానితో కొంత ఇబ్బందులు అవుతున్నాయని తెలిపారు మార్కెట్ యార్డులో మక్కలు మరియు వరి ధాన్యం కొలుగోలు ఏక కాలంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. మీ ప్రభుత్వంలో మార్కెట్ యార్డులో కనీస సౌకర్యాలు లేకుండానే నేడు రైతుల కోసం ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బంది కలగకుండా మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. గతంలో తప్ప తాలు పేరుతో రైతులను అనేక ఇబ్బందులకు గురిచేసారని నేడు రైతుల ఆమోదంతో వరి ధాన్యం 42 కేజీలు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. మరోసారి స్థాయి మరిచి విమర్శిస్తే సహించమని హెచ్చరించారు.మండల పార్టీ ఉపాధ్యక్షుడు వేముల రాజేష్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చిపిరిశెట్టి రాజేష్ కౌన్సిలర్లు ఓజ్జల లక్ష్మణ్, సర్పంచ్ రాందేని మొగిలి నాయకులు,ఆశెట్టి శ్రీనివాస్,అప్పం తిరుపతి,ఎన్నం మధుకర్ రెడ్డి, రఫీయొద్దీన్, స్తంభంకాడి గణేష్ పాల్గొన్నారు.

# మెట్‌పల్లిలో నగదు చోరీలు...



**-ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**-మెట్‌పల్లి పోలీసుల హెచ్చరిక**

**చురకలు విలేకరి,మెట్ పల్లి, మే 19 :** ఇటీవల మెట్‌పల్లి పట్టణంలో బ్యాంకులు, ఏటీఎం కేంద్రాల వద్ద నగదు విత్‌డ్రా చేస్తున్న వారిని టార్గెట్ చేస్తూ వరుస దొంగతనాలు జరుగుతుండటం తీవ్ర కలకలం రేపుతోంది. గత రెండు రోజుల్లోనే ఇలాంటివి రెండు దొంగతనం కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు.ఈ నేపథ్యంలో మెట్‌పల్లి పోలీస్ యంత్రాంగం ప్రజలకు పలు కీలక సూచనలు చేస్తూ హెచ్చరికలు జారీ చేసింది.బ్యాంకులు లేదా ఏటీఎంల నుండి పెద్ద మొత్తంలో నగదు డ్రా చేసే వారిపై నిందితులు నిఘా ఉంచుతు న్నారు. బాధితులు ఆ నగదును తమ ద్విచక్ర వాహనాల డిక్కీలలో లేదా బ్యాగుల్లో పెట్టి బైక్‌పై ఉంచినప్పుడు,సమయం చూసి దొంగలు ఆ డబ్బును అపహరించి బైక్‌లపై పరారవుతున్నారు. నగదు లావాదేవీలు చేసిన వెంటనే ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించి డబ్బును పోగొట్టుకోవద్దని పోలీసులు కోరుతున్నారు.

**పోలీసులు సూచిస్తున్న జాగ్రత్తలు..**

బ్యాంకు నుండి డ్రా చేసిన నగదును ఎట్టి పరిస్థితుల్లోనూ ద్విచక్ర వాహనాల డిక్కీలలో లేదా హ్యాండిల్లకు తగిలించి వెళ్ళవద్దు.నేరుగా సురక్షిత ప్రాంతానికి వెళ్ళండి,డబ్బులు తీసుకున్న వెంటనే మధ్యలో ఎక్కడా ఆగకుండా నేరుగా ఇళ్లకు లేదా మీ సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలి. బ్యాంకులు, ఏటీఎంల వద్ద గుర్తు తెలియని వ్యక్తుల సహాయం అస్సలు తీసుకోకండి.

**అనుమానాస్పద వ్యక్తులపై నిఘా..**

మీ చుట్టుపక్కల ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే అప్రమత్తం అవ్వాలి.పోలీసులకు సమాచారం అందించండి.. బ్యాంకుల పరిసర ప్రాంతాల్లో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని మెట్‌పల్లి సీఐ సురేష్ బాబు, ఎస్ఐ కిరణ్ కుమార్ ప్రజలను కోరారు.అత్యవసర హెల్ప్‌లైన్: డయాల్ 100

మెట్‌పల్లి ఎస్ఐ:-8712656794

మెట్‌పల్లి సీఐ:-8712656819

లను సంప్రదించాలని కోరారు.

# పచ్చరొట్ట విత్తనాల పంపిణి ప్రారంభం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 19 :** జగిత్యాల జిల్లా మండల కేంద్రం వెల్గటూర్ రైతు వేదికలో పచ్చ రొట్ట విత్తనాలను మంగళవారం రైతులకు పంపిణీచేశారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈవిత్తనాలపంపిణీ కార్యక్రమ ఏఎంసి ఇంచార్జిచైర్మన్ గోళ్ళ తిరుపతి,పిఏసిఎస్ చైర్మన్ గోలి రత్నాకర్ లు ప్రారంభించారు.విత్తనాల మొలకశాతంనిర్ధారణ కోసం నమూనాలను సేకరించి విశ్లేషణకు పంపించినట్లు ఎంఏఓ సాయికిరణ్ తెలిపారు. పరీక్ష ఫలితాలు 5రోజుల్లో వచ్చే అవకాశం ఉందన్నారు.ఫలితాలు వచ్చిన అనంతరం పూర్తి స్థాయిలో రైతులకు విత్తనాల పంపిణీ చేయనున్నట్లు,పచ్చి రొట్ట విత్తనాలు వల్ల భూమిలో సేంద్రియ పదార్థాల శాతం పెరుగుతుందని,నేల సారవంతత మెరుగుపడుతుందని,నత్రజని పరిమాణం పెరిగి పంటలకు పోషకాలు అందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోటి లింగాల ఆలయ కమిటీ చైర్మన్ రమేష్, వెల్గటూర్ సర్పంచ్ కవిత, కుమ్మరిపల్లి సర్పంచ్ ఆమని, వెల్గటూర్ మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షులు గంద్ర ప్రతాప్ రావు, వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలందర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు స్రవంతి, వంశీ, పిఏసిఎస్ సీఈఓ పూర్ణ చంద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ప్రవీణ్, లింగయ్య,వెల్గటూర్ మాజీ సర్పంచ్ మురళి,రైతులు మరియు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.